@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 03 నవంబర్ 2023 | పేజీలు: 04



## కేసీఆర్ సొంత డిజైన్లతో

# కాళేశ్వరానికి ముప్పే

- మేడిగ్గ కుంగడానికి ఆయన నిర్ణయాలే కారణం
- ఇంజనీర్లు రూపకల్పన చేయడకపోవడమే ప్రమాదం
- లక్షకోట్లు ఖర్చు చేసివుంటే నాసిరకం పనులెందుకు?
- అవినీతికి పరాకాష్టగా కాళేశ్వరం ప్రాజెక్ట్
- మేడిగడ్డను పరిశీలించిన రాహుల్..



నేటి ఫోకస్ న్యూస్, జయశంకర్ భూపాలపల్లి-నవంబర్2:

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం కట్టామని గొప్పలు చెప్పుకున్న.. కేసీఆర్ సర్కార్ అవి నీతి, డొల్లతనం మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటుతో బట్టబయలైందని మిగతా 2లో..




# ఎన్ని ఛాన్సులు ఇచ్చినా.. బుద్ది మారదు

## దోచుకోవడమే కాంగ్రెస్ అసలు నైజం

- ఒక్క ఛాన్స్ పేరుతో మరోమారు దోపిడీకి ఎత్తుగడ వేస్తున్న వైనం..
- పంటికి అంటకుండా మింగుదామన్న ఆలోచన
- ప్రజల కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ఖేల్ ఖతం
- ధర్మపురి సభలో సిఎం కెసిఆర్ విమర్శలు
- ఇక్కడ గోదావరి ఉందన్న సోయి లేదు
- కొప్పులను మరోమారు గెలిపించాలని ప్రజలకు వినతి..

నేటి ఫోకస్ న్యూస్, ధర్మపురి-నవంబర్2:

ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్.. ఇవ్వండి అంటున్న కాంగ్రెస్ పార్టీ.. ఎన్ని ఛాన్సులు ఇచ్చినా ఒరగబెట్టిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీపై సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క ఛాన్స్ ఎందుకు..? పంటికి అంటకుండా మింగుదామనా.. అని కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ధర్మపురి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఆ ఓటు నీతలరాతను మారుస్తది.. నీ భవిష్యత్‌ను నిర్ణయం చేస్తది అని



కేసీఆర్ తెలిపారు. అందుకే ఆషామాషీగా ఓటు వేయొద్దు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పరిపాలించింది. మళ్లా ఇవాళ వచ్చి ఒక్కసారి మాకు ఛాన్స్ ఇవ్వండని అంటున్నరు. ఎందుకు పంటికి అంటకుండా మింగుదామనా..దేనికి మీకు..ఒక్క సారి కాదు..11, 12 సార్లు ఛాన్స్ ఇచ్చారు. మిగతా 2లో..

# కాంగ్రెస్‌తో కుదరని పొత్తు

- ఒంటరిగానే 17 స్థానాల్లో పోటీకి సిద్ధమైన సీపీఎం
- టిక్కెట్ల విషయంలో కాంగ్రెస్ నమ్మించి మోసం చేశారని తమ్మినేని, నారాయణ అసహనం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్2:

కాంగ్రెస్‌తో పొత్తుకు బ్రేకప్ చెప్పేసింది సీపీఎం. యూ టర్న్ తీసుకున్న ఆ పార్టీతో ముందుకు సాగడంలేదని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పొత్తు కుదరకపోవడానికి కాంగ్రెస్సే కారణమన్నారు. తమకు తొలుత భద్రాచలం, పాలేరు, వైరా సీట్లు ఇస్తామని చెప్పారని, ఆ తర్వాత మొదటి రెండు స్థానాలను పక్కన పెట్టి, వైరా, మిగతా 2లో..



## బీజేపీ మూడో జాబితా విడుదల

- అంబర్‌పేటలో కృష్ణయాదవ్‌కు అవకాశం
- బాబూమోహన్‌కి ఆందోల్ టికెట్ కేటాయింపు
- తీవ్ర నిరాశలో బండా కార్తీకరెడ్డి, విక్రమ్ గౌడ్
- టికెట్ ఆశించి భంగపడ్డ ఇరువురు నేతలు
- 31స్థానాల్లో అభ్యర్థుల వెయిటింగ్..

2


# గిరిజన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- ప్రత్యేక ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో కెటిఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్2:

గిరిజనులు పారిశ్రామికంగా ఎదగాల్సి ఉందని ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ కోసం ప్రత్యేకంగా ఉత్పత్తుల పార్కు మిగతా 2లో..






# కరెప్షన్‌రావు కేసీఆర్

- సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు
- మేడిగడ్డ పరిస్థితికి సీఎం కేసీఆరే కారణం: రేవంత్‌రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్2:

ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ అంటే కాళేశ్వరం కరెప్షన్‌రావు అనే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. నాసిరకం పనులతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మిగతా 2లో..

# ఆస్పత్రిలో చంద్రబాబు

- వైద్య పరీక్షలు చేసిన వైద్యులు
- బాబు వెంటవున్న కుటుంబ సభ్యులు

2



## నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల

# నోటిఫికేషన్

- నేటి నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- 13న నామినేషన్ల పరిశీలన..15 వరకు ఉపసంహరణ
- 30న పోలింగ్..3న కౌటింగ్..అదేరోజు ఫలితాల ప్రకటన
- నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్2:

**తెలంగాణ అసెంబ్లీ** ఎన్నికల్లో ప్రధానమైన నామినేషన్ల పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. శుక్రవారం ఉదయం నోటిఫేషన్ విడుదలతో వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం ఉదయం భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అభ్యర్థులు మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం, 03 నవంబర్, 2023

## బీజేపీ మూడో జాబితా విడుదల

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్2:**

తెలంగాణ భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలైంది. 35మందితో థర్డ్ లిస్ట్ రిలీజ్ చేసింది బీజేపీ అధిష్టానం. తెలంగాణలోని మొత్తం119 అసెంబ్లీ స్థానాలకు గానూ ఇప్పటివరకు 88 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. 31స్థానాల్లో అభ్యర్థులను పెండింగ్ పెట్టింది. థర్డ్ లిస్ట్‌లోనూ 14 మంది బీసీలకి టికెట్లు కేటాయించారు. రెడ్డిలకు 11, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, బ్రాహ్మణ, వెలమలకు ఒక్కోటి చొప్పున టికెట్ ఇచ్చారు. మూడు లిస్టలలో కలిపి ముగ్గురు ఎంపీలను అసెంబ్లీ బరిలో దింపారు. జనసేన అడుగుతున్న సీట్లలో అభ్యర్థులను ప్రకటించలేదు బీజేపీ. పవన్ విదేశీయాత్ర నుంచి వచ్చాకే మిగతా సీట్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. థర్డ్ లిస్ట్‌లో అంబర్‌పేట్‌లో కిషన్ రెడ్డి స్థానంలో కృష్ణయాదవ్‌కు టికెటిచ్చారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన బాబూమోహన్‌కి ఆందోల్ నుంచి టికెట్ కేటాయించారు. గోషామహల్ కానీ, జూబ్లిహిల్స్ కానీ టికెట్ ఆశించిన మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌కు టికెట్ దక్కలేదు. అయితే నాంపల్లి కేటాయిస్తామని అధిష్టానం చెప్పినట్లు సమాచారం. అయితే అందుకు విక్రమ్ నిరాకరించడంతో మొత్తానికే సీటు కేటాయించలేదు. అలాగే హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తెకు కూడా మొండిచెయ్యి చూపారు బీజేపీ అధిష్టానం. ముషిరాబాద్ టికెట్‌ను పూస రాజుకు కేటాయించింది బీజేపీ. ఇక కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి స్థానాలను పెండింగ్ లో పెట్టింది బీజేపీ నాయకత్వం. నాంపల్లి, కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి సీట్లు కూడా పెండింగ్ ఉన్నాయి. మూడో జాబితాలో ఇద్దరు కార్పొరేటర్లకు చోటు కల్పించింది అధిష్టానం. రాజేందర్ నగర్, %వాఎ% నగర్ స్థానాలను కేటాయించింది. సనత్ నగర్ నుంచి మర్రి శశిధర్ రెడ్డి, సికింద్రాబాద్ స్థానం నుంచి సీట్ ఆశించిన మాజీ మేయర్ బండ కార్తికరెడ్డికి నిరాశే ఎదురైంది. అయితే పవన్ కళ్యాణ్ విదేశీ పర్యటన తర్వాతనే మిగతా సీట్ల విషయంలో క్లారిటీ వచ్చే అవకాశముందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థుల థర్డ్ లిస్ట్ ఇలా వచ్చిందో.. లేదో..! అసంతృప్తి నేతలు బయటకొస్తున్నారు. మూడో జాబితాపై పలువురు బీజేపీ నేతలు పెదవి విరుస్తున్నారు. మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి, విక్రమ్ గౌడ్ తీవ్ర నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది. అటు మహిళా మోర్చాలో ఒక్కరకి కూడా టికెట్ దక్కని పరిస్థితి. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో టికెట్ ఆశించిన పలువురు మహిళా నేతలకు నిరాశే ఎదురైంది. జూబ్లీహిల్స్ నుంచి డాక్టర్ విరేపనేని పద్మ, సనత్‌నగర్ నుంచి ఆకుల విజయ, ముషీరాబాద్ నుంచి బండారు విజయలక్ష్మీ, అంబర్‌పేట నుంచి మహిళ మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి టికెట్ ఆశించి భంగపడ్డారు. మొత్తానికి చూస్తే మహిళా మోర్చాలో ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదని నేతలు ఆవేదన చెందుతున్నారు.



## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి..

**అమ్రాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 2**


బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి గ్రామంలో గురువారం జిబిఆర్ చారిటబుల్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల పాల్గొని గడపగడపకు తిరుగుతూ పార్టీ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందరూ తమకు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా హరిహార క్షేత్రం ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్02:**

పట్టణ కేంద్రం నుండి జిల్లా కేంద్రం కు వెళ్లే మార్గం లో కే వి బి నగర్ లో ఉన్న హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ అర్చకులు రాజేష్ నంబూద్రి,ఆలయ అర్చకులు మధు శర్మ లు గణపతి హెూమం స్వామి వారికి అభిషేకాలు కలశ పూజ ఆలయ శుద్ధి చేసారు.అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేసారు.ఈ వార్షికోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమం లో దారం ప్రసాద్ దంపతులు ,చిత్తలూరి సతీష్ ,బిజ్జాల వెంకట రమణ,వల్లపు మధు, కాంతాల సోమిరెడ్డి చిత్తలూరు సతీష్ ఇమ్మడి రాంబాబు రేగురు శ్రీనివాస్ బిజ్జాల శ్రీనివాస్, చీదర వీరన్న వనమాల సురేష్,కృపాకర్ రాజు, దొడ్డ రఘు, చిదురాల చంద్రయ్య, ముత్తోజు సత్యనారాయణ ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఓటుకు నోటు నీ భవితకు చేస్తుంది చేటు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 02:**

కాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓటుకు నోటు భవితకు చేస్తుంది చేటు విషయాన్ని అవగతం చేసుకోకుండా నేటి ఓటరు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నాడని ఎన్నికల సంఘం సూచించింది. ప్రతి పౌరుడు వారి అమూల్యమైన ఓటును నిజాయితీగా వేసి, నీతి నియమాలను, ప్రజాసంక్షేమాన్ని ఎవరైతే కోరుకుంటారో ఆ వ్యక్తిని ఎన్నుకున్నప్పుడే మన ప్రాంత అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని డెవలప్మెంట్ పై ప్రశ్నించేతత్వం లేకుండా అవుతుందని అన్నారు..డబ్బు కోసం, మద్యం కోసం ఏ పౌరుడైతే లోబర్చ పడతాడో తను ఎన్నుకున్న నాయకున్ని నిలదీసే హక్కును, ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతాడు, కాబట్టి ప్రతి పౌరుడు ఇప్పటికైనా ఆ సాంప్రదాయానికి స్వస్తి పలికి నిజాయితీగా సమర్థత కల సేవా దృక్పథం గల మంచి నాయకున్ని ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మేధావులు అంటున్నారు.

# ఎన్ని ఛాన్సులు ఇచ్చినా.. బుద్ధి మారదు

(మొదటి పేజీ తరువాయి..)

మీకు ఇవ్వలేదని కాదని అన్నారు. అంతకుముందు రైతుబంధు లేదు.. రాబందులే తప్ప రైతుబంధులు లేరు అని కేసీఆర్ తెలిపారు. రైతు బంధు అమలుతో రైతుల ముఖాలు తెల్లపడుతున్నాయి. అప్పులు కట్టుకుంటున్నారు. సొంత పెట్టుబడి పెట్టుకుంటున్నరు. వడ్డీలబాధ తప్పింది. ఆ రకంగా వ్యవసాయం నిలబడింది. పండించిన ధాన్యాన్ని కొంటున్నాం. పైసలు కూడా వెంటనే జమ చేస్తున్నాం. వెంటనే మీరు బ్యాంక్‌కు వెళ్లి తీసుకుంటు న్నారు. ధరణిని తీసేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత భూములు సేఫ్‌గా ఉన్నాయి. మండల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయి. దళారీ లేడు, రూపాయి లంచం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చిన కొత్తలో చిమ్మచీకట్లు, మంచి, సాగునీళ్లు లేవు. వలస బతుకులు, ఎక్కడ చూసినా అంధకారమే. మూడు నాలుగు నెలలు మెదడును రంగరించి, అనేక కార్యక్రమాలు అమలు చేశాం. ఇప్పుడు కరెంట్, తాగు నీటికి ఇబ్బంది లేదు. సాగునీటి సమస్యను పరిష్కరించుకున్నాం. ప్రధాని రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ ఇస్తలేరు అని కేసీఆర్ తెలిపారు. ప్రధాని మోదీకి ఓ పిచ్చి పట్టుకుంది. అదే ప్రయివేటైజేషన్.. రైళ్లు, ఓడరేవులు, విమానాలు ప్రయివేటైజేషన్.. ఆఖరుకు కరెంట్ కూడా ప్రయివేటు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూళ్లు చేయాలని చెప్పిండు. చచ్చినా సరే పెట్టను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పాను. మనకు రావాల్సిన ఏడాదికి 5 వేల కోట్లు కట్ చేశారు. 25 వేల కోట్లు నష్టపోతూ కూడా మీటర్లు పెట్టలేదు. భవిష్యత్‌లో కూడా మీటర్లు పెట్టం. ఈ తేడాను గమనించాలి అని కేసీఆర్ సూచించారు. కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే అయ్యాక ధర్మపురి ఎలా ఉంది.. అంతకు ముందు ఎట్ల ఉండేనో తేడా గమనించాలని ప్రజలను కోరారు. టెయిల్ ఎండ్ కాలువలు ఉన్నాయి.. ఆ రోళ్లవాగు ప్రాజెక్టు అని సతాయించిండు. నా వెంటపడి ఆ పనులు చేయించాడు. ఇవాళ దాదాపు 1 లక్ష 30 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఈ తేడాను మీరు గమనించాలని కేసీఆర్ సూచించారు. గతంలో ఎమ్మెల్యేలు అయ్యారు కానీ వారు ధర్మపురి అభివృద్ధి చేయలేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వర్ పీరియడ్‌లో అభివృద్ధి జరిగింది. వాగులపై చెక్ డ్యాంలు కట్టించారు. మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నామని అన్నారు. కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే హుజూరాబాద్ తరహాలో ఒకేసారి నియోజకవర్గం మొత్తానికి దళితబంధు పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ప్రకటించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దళితబంధు తీసుకురావాలని ఎవరూ నన్ను అడుగలేదు. దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలతో మాట్లాడి పెట్టాను. ఈ సభతో ఈశ్వర్ రిజల్ట్ డిక్లేర్ అయిపోయింది.. గెలిచిపోయిండని తెలిసిపోయింది. నేను మీ అందరికీ ఒక్కటే హామీ ఇస్తున్నా. కొప్పుల ఈశ్వర్ 70-80వేల ఓట్ల మెజారిటీతో గెలవాలి. ధర్మపురి నియోజకవర్గం మొత్తానికి హుజూరాబాద్‌లో మాదిరిగా ఒకేసారి దళితబంధు పథకాన్ని మంజూరు చేయిస్తా. ప్రతి ఇంటికి కూడా దళితబంధు పథకం వస్తుందని వెల్లడించారు. దళితబంధు ఎందుకు తీసుకువచ్చాం. తిన్నది అరగకనా? రైతుబంధుతో ఎట్లయితే రైతులను ఆదుకుంటున్నమో.. దళితబిడ్డలు, సమాజం దగా చేయబడ్డది. తరతరాల నుంచి దోపిడీకి గురైంది. అణచివేయిబడ్డది. ఆ సమాజం అలా ఉండడం మనందరికీ సిగ్గుచేటు. వాళ్లు కూడా సాటి మనుషులే. వారిని ఎట్టి పరిస్థితుల్లో పైకి తేవాలని.. సమాజం బాగుపడాలని స్వయంగా ఆలోచించి తీసుకువచ్చిన పథకమే దళితబంధు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి కూడా దళితబంధు గురించి ఆలోచన చేయాలి. దళితులను ఓటుబ్యాంకు వాడుకున్నారు తప్ప.. ఎన్నడూ చేసిన పాపానపోలేదు. సమాజంలో ప్రతి వర్గానికి పైకి తీసుకురావాలని.. చేతనైంతగా, ఉన్నంతలో అమలు చేస్తున్నది. దఫాదఫాలుగా అయినా ధర్మంగా చేయాలని రాష్ట్రల ఖజానాను ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. సంపదను పెంచుతున్నాం. పేదలకు పంచుతున్నాం. సమాజం పైకి వస్తున్నదని అన్నారు.

ఏదైనా రాష్ట్రం పైకి వచ్చిందా? లేదా అనడానికి ఓ గీటురాయి, కొలమానం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా చూసే కొలమానం ఏంటంటే.. ఆ దేశమైతే ఆ దేశ తలసరి ఆదాయం ఎంత? చూస్తరు. దేశంలో ఏ రాష్ట్రం తలసరి ఆదాయం ఎంత అని చూస్తారు. నేను గర్వంగా చెబుతున్నా.. తెలంగాణ వచ్చిన రోజు మన స్థానం పదిహేనో పదహారో స్థానంలో ఉండే. గతంలో లక్షలోపు తలసారి ఆదాయం ఉండే.. ఈ రోజు 3.18లక్షల తలసరి ఆదాయంతో దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్నాం. తాగునీటి సరఫరా, కరెంటు, విద్యుత్ తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. పది సంవత్సరాల చిన్న వయసే ఉన్నా.. అనేక రంగాల్లో మంచి మార్పులు తెచ్చి రాష్టాన్ని బాగు చేసి ముందుకుపోతున్నాం అని అన్నారు. కులం, మతం అని చూడకుండా యావన్మంది మంది ప్రజలు మనబిడ్డలే కాబట్టి చేసుకుంటూ పోతున్నాం. ధర్మపురి ఆలయ అభివృద్ధికి రూ.100కోట్లు మంజూరు చేసుకున్నాం. పనులు జరుగుతున్నయ్.. ఇంకా జరగాల్సి ఉంటే.. మరింత డబ్బు మంజూరు చేసుకొని అద్భుతమైన పుణ్యక్షేత్రంగా మార్చుకుందాం. మీ అందరిని కోరేది ఒకటే. కొప్పుల ఈశ్వర్ సౌమ్యుడు. కార్మికుడిగా పని చేసి పైకి వచ్చిన వ్యక్తి. ఎవరినీ ఒకమాట కూడా గట్టిగా మాట్లాడని వ్యక్తి. ఈశ్వర్‌లాంటి వ్యక్తి గెలిస్తే ధర్మపురి చాలా అద్భుతంగా ముందుకు వెళ్తుంది. కారు గుర్తుకు ఓటేసి బ్రహ్మాండమైన మెజారిటీతో ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మరిచిపోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను చాలా ఘనంగా నిర్వహించుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల కొంగు బంగారమైనటువంటి శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వారి కొలువైనటువంటి పవిత్ర క్షేత్రమైన ధర్మపురి భూమికి నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. ఇక్కడ శేషప్ప కవి భూషణ వికాస! శ్రీధర్మ పుర నివాస! దుష్ట సంహార! నరసింహ! దురితదూర! అని చెప్పి రాసినటువంటి పద్యాలు మనమంతా చిన్నప్పట్నుంచి చదువుకున్న వాళ్లమే. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్‌కు, బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉండే తేడా.. నేను ఉద్యమం జరిగే సందర్భంలో ఈ క్షేత్రానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని, గోదావరి పుష్కరాల గురించి డిమాండ్ చేసే దాకా ఇక్కడున్న ఏ నాయకుడికి కూడా సోయి లేకుండే. ధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా మరిచిపోయారు. గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రి, కృష్ణా పుష్కరాలు అంటే చక్కగా విజయవాడ.. అక్కడకు పోవాలి. గుండు కొట్టించుకోవాలి. జేబులు ఖాళీ చేయాలి. మనం రావాలి. తర్వాత నేను డిమాండ్ చేసి ప్రతిజ్ఞ చేశాను. ఇక్కడే జరగాలని పట్టుబడితే ఆ ఏడాదే గొప్పగా జరిగాయి. తెలంగాణ వచ్చిన తర్వాత చాలా ఘనంగా గోదావరి పుష్కరాలు నిర్వహించుకున్నాం. అలాంటి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రజల బాగు కోసం, ప్రజల హక్కు ల కోసం పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ సొంత డిజైన్లతో కాళేశ్వరానికి ముప్పు

ద

మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించిన డబ్బులు ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసమే పూర్తిగా ఖర్చు పెట్టి ఉంటే.. ఇలా పిల్లర్లు కుంగిపోయేవి కావని అన్నారాయన. ప్రాజెక్టుకు కేటాయించిన లక్ష కోట్లలో సగం డబ్బులను దోపిడీ చేశారని ఆరోపించారు. నాసిరకంగా నిర్మాణం చేయడం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని అన్నారు.భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజ్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్‌లో కుంగిన పిల్లర్లను పరిశీలించారు. ఆయనతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఉన్నారు. బ్యారేజ్‌పైకి మీదుకు వెళ్లి.. ఎక్కడెక్కడ కుంగింది.. ఎక్కడెక్కడ పగుళ్లు వచ్చాయి అన్నది పరిశీలించారు. ఆ సమయంలో.. కాంగ్రెస్ నేతలు వేలాదిగా బ్యారేజ్ దగ్గరకు చేరుకున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు తోసుకుని బ్యారేజ్‌పైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు-కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన తర్వాత... హైదరాబాద్ వెళ్లారు రాహుల్ గాంధీ. మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు ముందు.. అంబటిపల్లిలో మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఆధునిక టెక్నాలజీ లేకపోయినా.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల నెట్టెంపాడు, బీమా వంటి ప్రాజెక్టులు నేటికీ పటిష్టంగా ఉన్నాయన్న రాహుల్ గాంధీ.... కాళేశ్వరం నిర్మించి పట్టుమని పది రోజులు కాకముందే కుంగివడం బాధాకరమన్నారు. చిన్నపాటి వర్షాలకే మేడిగడ్డ బ్యారేజీ కుంగితే భారీ వరదలు వస్తే ఎలా తట్టుకుంటుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏటీఎంగా మారిందని చెప్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు చర్యలు తీసుకోలేదని రాహుల్ గాంధీ నిలదీశారు. ఒక చిన్న ఇల్లు నిర్మించాలన్నా ఇంజనీర్‌తో డిజైన్ చేసుకుంటామని... అలాంటిది లక్ష కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ ఎలా డిజైన్ చేస్తారని ప్రశ్నించారు. ఇంజనీర్లు చేయాల్సిన పనిని ఇంజనీర్లతో చేయించి ఉంటే... ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని విమర్శించారు. సీఎం కేసీఆర్ డిజైన్ చేస్తే.... ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ముందే చెప్పిందని... ఇప్పుడు అదే జరిగిందని అన్నారు. ఎన్నికలు దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయన్నారు రాహుల్ గాంధీ. లక్ష కోట్ల తెలంగాణ సంపద దోపిడీకి గురైంది.. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎంగా మారిందని అన్నారు. రాష్ట్ర సంపదను దోచుకుని తెలంగాణలో ప్రతీ కుటుంబంపై అప్పుల భారం మోపారని విమర్శించారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజలకు చేరేలా చేస్తామన్నారు రాహుల్ గాంధీ. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళకు నెలకు రూ.2,500 అందించబోతున్నామన్నారు. మోడీ, కేసీఆర్ పాలనలో సిలిండర్ ధర రూ.12వందలకు చేరిందని... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పనిచేస్తున్నాయి.. అందుకే కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాహుల్ కోరారు.

## కరెప్షన్‌రావు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేసిన ఎల్ అండ్ టీ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. సంబంధిత ఇంజనీర్లు, సీడీఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు బలైపోయిందన్నారు. గుడినీ గుడిలో లింగాన్ని దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాపం పండింది... కేసీఆర్ అవినీతి కుండ పగిలింది.. మేడిగడ్డ కుంగిందంటూ విరుచుకుపడ్డారు. లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరయిందన్నారు. బీఆర్ఎస్ అవినీతిని బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ అవినీతికి ప్రాజెక్టు బలైందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలి తీసుకుంటే.. కేసీఆర్‌ను కాళేశ్వరం ప్రాజెక్టు బలి తీసుకుంటుందన్నారు. మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి ఓడిపోతారని బీఆర్ఎస్‌కు స్పష్టత వచ్చిందని తెలిపారు. అందుకే కేసీఆర్ కేంద్రం సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

## నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

నామినేషన్‌లు వేసేందుకు మూడో తేదీ నుండి 10 తారీకు వరకు అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ నవంబర్ 10 కాగా, నామినేషన్ల పరిశీలన - నవంబర్ 13న జరుగనుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ నవంబర్ 15 కాగా,నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. కేవలం ఐదు మంది మాత్రమే నామినేషన్ కేంద్రాల వద్దకు రావాల్సి ఉంటుంది. నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న ట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల ప్రక్రియకు ముందే ఎగ్జిట్ పోల్‌లను కేంద్ర ఎన్నికల సంఘం నిషేధించింది. అన్ని నియోజకవర్గాల్లో యంత్రాంగం నామినేషన్ పక్రియకు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ సెంటర్లను సిద్ధం చేసింది. రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో పటిష్ఠమైన భద్రతతో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ పత్రాలు విధి విధానాలపై రాజకీయ నాయకులకు ,పార్టీ ప్రతినిధులు ముందస్తుగానే అవగాహన కార్యక్రమాలు కల్పించారు. అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కేంద్రాల్లో అధికారులు సహాయక సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సిద్ధంచేసింది. ఆయా కార్యాలయాల్లో 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోరు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వస్తే వారికి స్లిప్‌లు ఇచ్చి అందరూ నామినేషన్లు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచి రోజులు ఉన్నాయని సమాచారం. ఈ మూడు రోజుల్లోనే ఎక్కువ సంఖ్యలో నామినేషన్లన్లు దాఖలవుతాయని అంచనా వేస్తున్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం, వివి ప్యాట్ ప్రచార కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 02:**

ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి స్వీప్ నోడల్ అధికారి అయిన సన్యాసయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈవీఎం, వివి ప్యాట్ ప్రచార కార్యక్రమాల ఫ్లెక్సీలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి గురువారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శశాంక మాట్లాడుతూ..ఉద్యోగులందరూ ఓటర్ హెల్ప్ లైన్ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఓటు హక్కును పరిశీలించుకోవాలని బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.అదేవిధంగా తోటి ఉద్యోగులకు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ చెప్పాలన్నారు.ఓటర్ హెల్ప్ లైన్ ప్రతి ఒక్కరి సెల్లులో డౌన్లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఓటు హక్కు లేని వారికి దరఖాస్తు చేయించాలన్నారు సప్లమెంటరీగా నివేదికను రూపొందించి ఓటు హక్కు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తో కుదరని పొత్తు

(మొదటి పేజీ తరువాయి..)

మిర్యాలగూడ ఇస్తామని చెప్పారని, అయినా తాము వెనక్కి తగ్గామన్నారు. తమకు రెండు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ వాటిని కూడా ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్‌తో పొత్తు పొసగదని తెలిశాక తాము ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇంత అవమానకరంగా పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. చప్పట్లు కొట్టాలంటే రెండు చేతులు కలవాలని, కాంగ్రెస్ వద్దనుకున్నప్పుడు తాము పొత్తుతో వెళ్లలేమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గడువు కంటే ఎక్కువగా వేచి చూశామని, కానీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. మల్లు భట్టి తనకు ఫోన్ చేసి సాయంత్రం వరకు వేచి చూడాలని చెప్పారని, కానీ ఆ పార్టీ నుంచి స్పందన లేకపోగా.. సీట్లు ఇవ్వం.. ఎమ్మెల్సీలుగా చేస్తాం.. మంత్రులుగా చేస్తామని మాకు చెబుతున్నారని మండిపడ్డారు తమ్మినేని. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకూ 17 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించారు తమ్మినేని వీరభద్రం. నకిరేకల్, మిర్యాలగూడ, నల్గొండ, భువనగిరి, హుజూర్ నగర్, కోదాడ, జనగామ, భద్రాచలం, అశ్వారావుపేట, పాలేరు, వైరా, సత్తుపల్లి, ఖమ్మం, మధిర, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు చెప్పారు. అవసరమైతే మరో మూడు నాలుగు సీట్లు కలుస్తాయని, ఇరవై సీట్లలో పోటీ చేసే అవకాశముందన్నారు. అయితే ఇప్పుడు తాము ప్రకటించిన జాబితాలో సీపీఐ పోటీ చేస్తే కనుక తాము ఉపసంహరించుకుంటామన్నారు.తెలంగాణలో బీజేపీని ఒక్క సీటు కూడా గెలవనీయబోమని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇది లెఫ్టిస్టుల విధానమని చెప్పారు. బీజేపీ గెలిచే చోట్ల..రెండో స్థానంలో ఉండే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎవరు ఉన్నా..వారికి సపోర్ట్ చేస్తామన్నారాయన. లెఫ్ట్ పార్టీలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు తమ్మినేని వీరభద్రం. అసెంబ్లీలో ప్రజల తరపున వాయిస్ వినిపించాలంటే వామపక్షపార్టీలు సభలో ఉండాలన్నారాయన. మరోవైపు అటు సీపీఐ కాంగ్రెస్‌పార్టీతో పొత్తుకు వెళుందా..? వెళ్తే సీపీఎం చేసే నాలుగైదు స్థానాల్లో కొంత మార్పు ఉండవచ్చని చెబుతున్నారు తమ్మినేని. ఈ విషయంపై సీపీఐతో ఇంతకుముందే మాట్లాడినట్లు చెప్పుకొచ్చారాయన.

## గిరిజన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం..

(మొదటి పేజీ తరువాయి..)

పెడతామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పార్క్ హయత్‌లో గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మీట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. గిరిజనులు చాలా ఎత్తుకు ఎదగాలని కలలు కనాలని, అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎల్లారెడ్డి మండలంలో ముగ్గురు దళితబంధు లబ్దిదారులు రైస్ మిల్ పెట్టుకున్నారని తెలిపారు. అదేవిధంగా వాటర్‌వర్క్స్‌లో దళితబంధు కింద 150 వాహనాలు ఇచ్చామని వెల్లడిచారు. ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేసేవాళ్లకు పోత్సాహం అందిస్తు న్నామని చెప్పారు. వచ్చే నెల 3న మరోసారి విజయం సాధించి సక్సెస్ మీట్ జరుపుకుందాని చెప్పారు.ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే విజయం వరిస్తుందని, దీనికి సీఎం కేసీఆర్ జీవితమే ఉదాహరణ అని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మారుమూల ప్రాంతంలో పుట్టారని, ముంబైలోని షాపూర్జీ పల్లోంజీ కంపెనీలో కాంట్రాక్టులు చేశారని అన్నారు. తర్వాత రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రాజకీయాల్లో ప్రవేశించిన మొదట్లో సింగిల్ విండో ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారన్నారు. అయినా పట్టుదలతో రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. ఆర్వాత ఎన్నికల్లో గెలిచి మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదని వెల్లడించారు. తెలంగాణ చరిత్రనే మార్చేసిన నాయకుడిగా ఎదిగారన్నారు. గిరిజన పారిశ్రామిక వేత్తలను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఏ కులంలో పుట్టామనేది ముఖ్యం కాదని, అవకాశాలను అందిపుచ్చు కోవడం ప్రధానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు కావాలన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చే వరకూ తనకు గురించి పెద్దగా తెలియ దన్నారు. వ్యాపారంలో పోటీ ఉండాలని అలాంటప్పుడే విజయాలు సాధించగలుగుతామన్నారు. వ్యాపారంలో విజయం సాధించినవారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఈరోజు స్టార్టప్పుగా మొదలైనవారు రేపు రాబోయే వారికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యాపారులకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తోంది అంటూ ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ వల్లే ఎస్టీ పారిశ్రామిక వేత్తలు తయారవుతున్నారని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి కేసీఆర్ అన్నివిధాలు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో అనే పార్టీలు, ప్రభుత్వాలను చూశామని గిరిజనులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు.

## స్వప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్న

# జంపింగ్ జపాంగ్‌లు

- చివరి నిమిషంలో గోడ దూకుతున్న నేతలు
- గోడదూకే నేతలతో మూడు పార్టీలకు తలనొప్పులు
- ఆశించిన టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారున్న వైనం
- మూడు పార్టీలకు పెద్దస్థాయిలో ఓటు బ్యాంకుకు దెబ్బ




(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్2)

తెలంగాణ ఎన్నికల్లో చిత్ర విచిత్రలు చోటుచేసు కుంటున్నాయి. ఉద యం ఒక పార్టీ కండువా కప్పుకున్న నేతలు సాయంత్రం కల్లా ఆపార్టీలో ఉంటాడనే నమ్మకం లేకుండాపోయింది. దీంతో తెలం గాణ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలకు వీరి తీరుతో తీవ్ర తలనొప్పిగా మారి ంది. పార్టీలను నమ్ముకుని ఉండి ఎంఎల్ఎ టిక్కెట్లు తమకే వస్తాయనికొని చివరకు ఆశించిన చోట్ల టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారుతున్నారు. దీంతో అప్పటి వరకు వారితో ఉన్న కార్యకర్తలు అయోమయంలోకి పడిపోతు న్నారు. మొన్నటి వరకు వేరేపార్టీలకు వ్యతిరే కంగా పనిచేస్తూ ఆ పార్టీ నేతే పార్టీ మారిన తరు ణంలో ఆయనతోపాటు వెళ్లి పనిచే యాలా లేక పోతే పార్టీని నమ్ముకుని అదే పార్టీలో ఉండాలే అర్థం కావటం లేదు. ఇది తెలంగాణలో చిన్న చిన్న నాయకులే పెద్ద సైతం ఇదే విధంగా మా రారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డిని పార్టీ పట్టించుకోవటం లేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిపోయారు. దీంతో పెద్దస్థాయిలో జెడ్పి టిసిలు, ఎంపిటిసిలు, మాజీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు సైతం ఆయ న వెంటే వెళ్లారు. అదే విధంగా బిజెపి పార్టీలో చేరిన వివేక్ కూడా ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వలేదని బిఆర్ఎస్‌ను వీడాడు. దీంతో అక్కడ బిఆర్ఎస్‌కు పెద్దస్థాయిలో దెబ్బపడింది. ప్రముఖ నేత పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి కూడా తనకు జూబ్లీహిల్స్ టిక్కెట్ రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. కొత్తగూడెం నుంచి మాజీ ముఖ్య మంత్రి కుమా రుడు జలగం వెంక్రటారావు కూడా తనకు టిక్కెట్ లభించలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రె స్‌లోకి చేరారు. జలగం వెంకట్రావు కొత్తగూడెం నుంచి మొదటిసారిగా తెలంగాణ ఏర్పడిన తరు వాత ఎంఎల్ఎ గెలిచారు. అందున ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పది స్థానాల్లో 9 స్థానాలు బిఆర్ఎస్ ఓడిపోతే ఒక్క కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు మాత్రమే గెలిచారు. ఆయన అప్పటి నుంచి బిఆర్ఎస్‌ను నమ్ముకున్న ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ లభించక పోవటంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తాను ఆశించిన చోట్ల టిక్కెటు రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. దీంతో చాలా చోట్ల ఈ జంపింగ్ జంపాంగ్‌లతో ఆయా పార్టీలకు తీవ్ర నష్టం జరిగేటట్టు కనిపిస్తోంది. అయితే వీరు పార్టీలు మారటం వల్ల పార్టీలోని కార్యకర్తలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**పార్టీలు మారిన వారితో తీవ్ర నష్టం :** చిన్నచితక కొందరులు నేతలు పార్టీలు మారితే ఆయా పార్టీలకు ప్రభావం ఏ మాత్రం ఉండకపోవచ్చు కానీ బడా నేతలు సైతం పార్టీలు మారు తుం డటంతో ఆయా పార్టీల గెలుపుపై తీవ్ర ప్రభావం పడటట్టు కనిపి స్తుంది. దీంతో ఆయా పార్టీ అధిష్టానానికి ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ఎందుకంటే ఐదేళ్లకొకసారి జరిగే ఎన్నికల్లో గెలువాలంటే ఆయా స్థానాల్లో ఓటుబ్యాంకు పడిపోయిన అవకాశం ఉంది. వారు పార్టీ మార కుండా ఉండేందుకు బుజ్జిగింపులు సైతం చేపట్టినా ఫలితం లేకపోతుంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మ ల నాగేశ్వరరావు వల్ల బిఆర్ఎస్‌కు ఓటు బ్యాంకు దెబ్బపడే అవకాశం ఉంది. అందున ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు, వాపపక్షాలకు ఓటు బ్యాంకు ఎక్కువ దీంతో ఇప్పుడు మొన్నటి వరకు బిఆర్ఎస్‌లో ఉన్న పొంగులేటి, తుమ్మల నాగేశ్వ రరావు రూపంలో ఓటు బ్యాంకు దెబ్బపడే అవ కాశం కనిపిస్తోంది. అదే విధంగా నల్లగొండ జిల్లాలో బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన రాజ గోపాల్‌రెడ్డి వల్ల కూడా బిజెపికి ఓటు బ్యాంకు తీవ్రస్థాయిలో దెబ్బపడే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వివేక్ కూడా బిజెపి వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో అక్కడ బిజెపికి భారీగా బిజెపికి ఓటు బ్యాంకుపడిపోయింది. హైదరా బాద్‌లో ఈ విధంగా చాలా చోట్ల ఉండగా జూబ్లీహిల్స్‌లో కూడా పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు వల్ల కూడా బిఆర్ఎస్‌కు భారీ స్థాయిలో ఓటుబ్యాంకు పడిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా కొందరు ముఖ్యనేతలు పార్టీలు మారన స్థానాల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లకు అక్కడ గెలవడం కూడా కష్టంగా మారింది. మరీ వీరు పార్టీలు మారటం వల్ల ఆ పార్టీలకు ఎంత మేర నష్టం వాటిల్లుతుందో చూడాలంటే డిసెంబర్ 3వ తేదీన వరకు వేచిచూడాల్సిందే.



## రైల్ నిలయం భవనానికి గోల్డ్ రేటింగ్ అవార్డు

(నేటి ఫోకస్ న్యూస్-సికింద్రాబాద్, నవంబర్ 2)

దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయాల రైల్ నిలయం భవనానికి.. ఇండియన్ గ్రీన్ బల్డింగ్ కౌన్సిల్ గోల్డ్ రేటింగ్ అవార్డును ప్రకటించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా ఈ భవనం ఇంతకుముందు గోల్డ్ రేటింగ్‌ను సాధించగా నిర్దేశిరచిన అన్ని ప్రమాణాలను మళ్లీ పాటించినందుకు గోల్డ్ రేటింగ్ ను తిరిగి ధ్రువీకరించారు. దీంతో ఈ సర్టిఫి కేషన్ జులై 2023 నుంచి మూడేళ్ల పాటు పొడిగించారు. భవనానికి ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ వ్యర్థ నీటి శుద్ధి, వర్షపు నీటి సంరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అనుకూలమైన గార్డెనింగ్, వి ద్యుత్ శక్తి ఆదా, ఉత్పత్తి, నివాసితుల సౌకర్యాలు, భవన కార్యకలాపాలు, నిర్వహణ లాంటి వివిధ నీటి సంరక్షణ, పొదుపు చర్యలను సక్రమంగా పాటించారు. దీంతో పాటు ఈ రేటింగ్ కోసం నిర్దేశి ంచిన ఆరు ప్రమాణాలైన స్థిరమైన స్టేషన్ సౌకర్యం, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం, ఇంధన సామర్థ్యం, నీటి సామర్థ్యం, స్మార్ట్, గ్రీన్ చొరవ, ఆవిష్కరణ, అభివృద్ధి లాంటి అంశాలను ఆధా రంగా చేసుకుని అవార్డులు ఇస్తున్నారు. సర్టిఫికేషన్‌ను మరో మూడేళ్ల పాటు పొడిగించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జిబీసీ నుంచి గోల్డ్ రేటింగ్‌ను పొందడంలో హరిత పద్ధతులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ డివిజన్ అధికారులు, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయ అధికారులను అభినందించారు.

## టిక్కెట్లు విషయంలో నమ్మించి మోసం చేశారు :నారాయణ

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్2)



చెన్నూరు టికెట్ వ్యవహారంపై సీపీఐ నేత నారాయణ అసహనం వ్యక్తం చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత అందమైన అమ్మాయి గానీ, అబ్బాయి గానీ దొరికితే లగేస్కుని పోవడం వ్యక్తి జీవితంలో అక్కడక్కడా జరగొచ్చేమో.. మరి వ్యవస్థను కాపాడే తాజా రాజకీయాలలో కూడా జరిగితే ఎలా? అంటూ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశిస్తూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. విపక్షాల పొత్తులో భాగంగా కొత్తగూడెం, చెన్నూరు టికెట్లను సీపీఐకి కేటాయించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ నేత వివేక్ బుధవారం హస్తం గూటికి చేరారు. దీంతో ఆయన కుమారుడు వంశీ.. చెన్నూరు ఆశావహుల జాబితాలో ఉన్నారు. వంశీకే టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తున్నది. నేపథ్యంలో సీపీఐ నారాయణ ట్వీట్ చేశారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి

## ఇంటిలో ఐటి అధికారులు సోదాలు

(నేటి ఫోకస్ న్యూస్-రంగారెడ్డి,నవంబర్2)



మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో గురువారం తెల్లవారు జామున ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, బహదూ ర్గుడా గ్రామ శివారులోని లక్ష్మారెడ్డి ఫామ్ హౌస్‌పై ఐటి అధికారుల సోదాలు నిర్వహిస్తు న్నారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ సోదా లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది కేఎల్ఆర్ ఇంట్లోకి ఎవరిని అనుమతిం చడంలేదు. సమాచారం తెలుసుకున్న లక్ష్మారెడ్డి అనుచరులు, కార్యకర్తలు భారీగా ఇంటివద్దకు చేరుకుంటున్నారు. అలాగే బాలాపూర్‌లోని మహే శ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఆశావ హురాలు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతానర్సింహారెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 5గంటలకు చేరుకుని పారిజాత కుమార్తె ఫోన్ స్వాధీనం చేసు కున్న అధికారులు సోదాలు జరుపుతున్నారు. ప్రస్తుతం పారిజాతానర్సింహారెడ్డి తిరుపతిలో, ఆమె భర్త నర్సింహారెడ్డి ఢిల్లీలో ఉన్నారు.

### ఖమ్మంలో అరాచక పాలన :

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్2)



బీఆర్ఎస్ అభ్యర్థి రెండుసార్లు శాసనసభ్యుడిగా పని చేసి ప్రజలను అనేక ఇబ్బంది పెట్టారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ మాట్లా డుతూ ఎన్నికలు రాగానే ఆయన గురిగింజను అంటున్నారని ఆయన ఏ సామాజిక వర్గం దగ్గరకు వెళ్తే ఆ సామాజిక వర్గం వాడిగా చెప్పు కునే మనస్థత్వం ఆయనదని విమర్శించారు. అటువంటి వ్యక్తిని ఎన్నుకుంటే ఖమ్మంలో అరా చక పాలన కొనసాగుతుందన్నారు. తుమ్మల వారిపై వీరిపై కేసులు పెట్టమని ఏ రోజు అధికారులను ఆదేశించలేదని చెప్పుకొచ్చారు. అరాచక పాలన నడిపే వ్యక్తి కావాలా?, అభివృద్ధి చేసే వ్యక్తి కావాలా అని ప్రశ్నిం చారు. ఇదే జిల్లాకు వచ్చి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా అవాకులు పేలారని మాజీ ఎంపీ మండిపడ్డారు.



## సిఎం కెసిఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారింది : రాహుల్

(నేటి ఫోకస్ న్యూస్-జయశంకర్ భూపాలపల్లి,నవంబర్2)

బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గురువారం ఆయన మేడిగడ్డకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ప్రత్యక్షంగా చూశానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒకటేనని రాహుల్ అన్నారు. ఆ పార్టీలన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగానే పని చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీకు ఇచ్చిన హామీలు నెరవేరస్తామన్నారు. దొరల సర్కారును పారదోలి ప్రజల సర్కార్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నానని రాహుల్ పేర్కొన్నారు.

### ప్రతిపక్షాల మాటలను విని

# మోసపోవద్దు : శంకర్‌నాయక్

(నేటి ఫోకస్ న్యూస్-మహబూబాబాద్, నవంబర్2)

కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడన్నట్టు కొత్త కొత్త నాయకులు మీ ముందుకు వస్తారని, వారి మాట లు నమ్మి మొసపోవద్దని గుర్తు చేసారు. మహబూ బాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండలం దామ రవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలతో పాటు ఎదామరవంచ ఎంపీటీసీ నునవత్ స్వాతి రవి నాయక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నునావత్ ఈర్యా, గ్రామ మహిళ అధ్య క్షురాలు భూక్య పద్మ, గ్రామ వార్డు సభ్యులు, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయ క్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ గెలుపు కోసం అం దరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యు డిగా భావించి, భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం ఇస్తానని తెలిపారు. దామరవంచ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు, రానున్న 28 రోజుల్లో పార్టీ కోసం కష్టపడండి, వొచ్చే 5 సంవత్సరాలు పార్టీ మీకోసం కష్టపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరే వీరన్న, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ ఎండీ ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు, వెంకట్ కృష్ణారెడ్డి, నూకల సురేందర్, ముక్క లక్ష్మణ్ రావు, సంపత్ రావు, కోడి రవి, ఉప సర్పంచ్ సత్తి రెడ్డి, గాదె నరసింహ రెడ్డి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు. మహ బూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ చేరికలు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని మంత్రి



శ్రీనివాస్ గౌడ తెలిపారు. కాంగ్రెస్, బిజెపి వల్ల దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రసాద్ మంత్రి శ్రీని వాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ..ఉన్నత 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్, బిజెపి వల్ల ప్రజలు కనీస వసతులకు కూడా నోచుకోలేదని అన్నారు. రెండు ప్రధాన పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలు ఎదగకుండా చేస్తున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన కేడర్ కు అన్యాయం చేయడం వల్లే ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతు న్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ వల్లే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అందుకే ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

## రెండు వేల నోట్లు ఇక మిగిలింది పదివేలే! .

(నేటి ఫోకస్ న్యూస్-ముంబై, నవంబర్ 2)



చెలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 97 శాతానికి పైగా తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. రూ.10,000 కోట్ల విలువైన నోట్లు మాత్రమే ప్రజల వద్ద ఉన్నాయని పేర్కొంది. ఈ ఏడాది మే 19న ఆర్‌బీఐ రూ.2,000 డినామినేషన్ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరిం చుకుం టున్నట్లు ప్రకటించింది. 'మే 19వ తేదీ బిజినెస్ ముగింపు సమయానికి వ్యవస్థలో రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 బ్యాంక్ నోట్లు చెలామణిలో ఉన్నాయి. అక్టోబర్ 31వ తేదీ బిజినెస్ ముగింపు సమయానికి ఈ విలువ రూ.10,000 కోట్లకు తగ్గింది' అని ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించింది.

- కెసిఆర్ జీవితమే ఒక ఉదాహరణ
- గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మిట్‌లో మంత్రి కెటిఆర్

### ఒకే లక్ష్యంతో ముందుకు

## సాగితే లక్ష్యం మీ ముంగిట్లో..

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్2)

ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే విజయం వరి స్తుందని, దీనికి సీఎం కేసీఆర్ జీవితమే ఉదాహరణ అని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మారుమూల ప్రాం తంలో పుట్టారని, ముంబైలోని షాపూర్జీ పల్లోంజీ కాంపెనీలో కాంట్రాక్టులు చేశారని చెప్పారు. రాజకీయాల్లో ప్రవేశించిన మొదట్లో సింగిల్ విండో ఎన్నికల్లో పోటీచేసి ఓడిపో యారన్నారు. అయినా పట్టుదలతో రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. ఆర్వాత ఎన్నికల్లో గెలిచి మళ్లీ వెనక్కి తిరిగి చూసు కోలేదని వెల్లడించారు. హైదరాబాద్ పార్క్ హయ త్‌లో గిరిజన ఔత్సాహిక పారిశ్రా మికవేత్తల సక్సెస్ మిట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరి జన పారిశ్రా మిక వేత్తలను చూస్తుంటే సంతోషంగా ఉంద న్నారు. ఏ కులం లో పుట్టామనేది ముఖ్యం కాదని, అవకాశాలను అందిపుచ్చు కోవడం ప్రధాన మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధా లుగా అండగా ఉంటున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు కావా లన్నారు. ఎస్టీ ఆంత్రప్రెన్యూర్ల కోసం ప్రత్యే కంగా ఉత్పత్తుల పార్కు పెడతామని చెప్పారు. చాలా ఎత్తుకు ఎదగాలని కలలు కనాలని, అలాంటివారికి ప్రభుత్వం అండగా నిలుస్తు దన్నారు. ఎల్లారెడ్డి మండలంలో ముగ్గురు దళి తబంధు లబ్దిదారులు రైస్ మిల్ పెట్టుకున్నారని తెలిపారు. అదేవిధంగా వాటర్‌వర్క్స్‌లో దళితబంధు కింద 150 వాహనాలు ఇచ్చామని వెల్ల డిచారు. ప్రభుత్వ సంస్థలతో కలసి పనిచే సేవాళ్లకు పోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 3న మరోసారి విజయం సాధించి సక్సెస్ మిట్ జరుపుకుందాని చెప్పారు. గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ వల్లే ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ తయారవుతున్నారని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి కేసీఆర్ అన్నివిధాలు సహకారం అందిస్తు న్నారని పేర్కొన్నారు. గతంలో అనే పార్టీలు, ప్రభుత్వాలను చూశామని



గిరిజనులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో గిరుజనులు అభివృద్ధి చెందారని తెలిపారు.

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కు మరో అరుదైన గౌరవం



**గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కి** మరో అరుదైన విశ్వవ్యాప్త గౌరవం లభించింది. ఆర్ ఆర్ ఆర్ సినిమాలో అద్భుత నటన కనబర్చినందుకు గాను ప్రఖ్యాత అస్కార్స్ యాక్టర్స్ బ్రాంచ్‌లో చోటు కల్పిస్తున్నట్లు ది అకాడమీ పేర్కొంది. ఈ మేరకు ఇన్‌స్టాలో ఓ పోస్టు పెట్టింది. దీంతో ఈ వార్త విన్న మెగా అభిమానులు పెద్దెత్తున్న సంబురాలు చేసుకుంటున్నారు. వారం రోజుల క్రితం విడుదల చేసిన రెండో జాబితాలో జూ. ఎన్టీఆర్‌కు స్థానం దక్కగా తాజాగా నిన్నటి లిస్టులో మెగాప వర్‌స్టార్ స్థానం దక్కించుకున్నారు. ఈసందర్భంగా 'ఎన్నో సినిమాల్లో వారికున్న ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను రంజింపజేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా వారి పాత్రలకు జీవం పోస్తున్నారంటూ' ది అకాడమీ పోస్టు చేసిం ది. తాజాగా రామ్‌చరణ్ పేరు సామమాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతూ ఉంది. తెలుగు వారికి, దేశానికి ఇది గర్వ కారణంగా ఉందంటూ యాష్‌ట్యాగ్‌ను ఆయన అభిమానులు ఎక్స్‌లో టాప్‌లో ట్రెండింగ్ చేస్తున్నారు. జూ.ఎన్టీర్, రామ్‌చరణ్‌కు అందులో చోటు కల్పించి అకాడమీ ప్రత్యేక గౌరవం దక్కించుకుం దంటూ మరికొంత మంది అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఇదిలాఉండగా రామ్‌చరణ నెక్స్ శంకర్ దర్వకత్వంలో గేమ్‌ఛేంజర్ సినిమా చేస్తుండగా కియారా అద్వానీ , అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం మొదటి పాటను దీపావళికి విడుదల చేమనున్నారు. ఇక ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తుండగా బాలీవుడ్ శ్రీదేవి తనయ జాన్వీకపూర్ సౌత్ ఇండస్ట్రీలో అడుగు పెడుతున్నది.





## క్యూట్ కపుల్

### వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఫొటోలు వైరల్

**క్యూట్ కపుల్ వరుణ్‌తేజ్,** లావణ్య త్రిపాఠి వివాహం అనంతం తీసుకున్న ఫోటోలు ఇప్పుడు సాంఘీక మాధ్యమంలో వైరల్ అవుతున్నాయి. ఈ ఇద్దరూ ఎంతో చూడ ముచ్చటగా వున్నారు అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వరుణ్ తేజ, లావణ్య త్రిపాఠి నిన్న ఇటలీలో వివాహం చేసుకొని దంపతులు అయ్యారు. ఇప్పుడు ఈ ఇద్దరినీ టాలీవుడ్ క్యూట్ కపుల్ అని అంటున్నారు. పెళ్లి అయిన తరువాత చాలా ఫోటోలు విడుదల చేశారు, కానీ అందులో ఆ కొత్త దంపతులు ఇద్దరూ తీసుకున్న ఫోటోలు మాత్రం బాగా వైరల్ అవుతున్నాయి. వరుణ్ తేజ్, లావణ్య ఇద్దరూ ఈ ఫోటోలో ఎంతో చూడ ముచ్చటగా వున్నారు అని నెటిజన్స్ అంటున్నారు. వరుణ్ తేజ్, లావణ్యలది ప్రేమ వివాహం. ఎన్నాళ్ళ నుండో ఇద్దరూ ప్రేమలో వున్నా, బయటవాళ్ళకి ముఖ్యంగా మీడియా వాళ్ళకి తెలియకుండా చాలా జాగ్రత్త పడ్డారు. కొన్ని నెలల క్రితం ఇండియాలో వరుణ్ తేజ ఇంట్లో వారిద్దరి నిశ్చితార్థం జరిగింది. నిన్న ఇటలీలో వివాహం జరిగింది. ఈ వివాహానికి మెగా కుటుంబ సభ్యులు అందరూ హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి, అన్నదమ్ములు అక్కచెల్లెళ్ళతో వున్న ఫోటో కూడా వైరల్ అవుతోంది. ఈ ఫోటో చూసి అభిమానుల ఆనందానికి అంతే లేకుండా పోయింది. ఇన్నాళ్ళకి అందరినీ ఒకే ఫోటోలో చూస్తున్నాం అంటూ సంబరపడుతున్నారు. ఇక మెగా నటులు అందరూ వున్న ఫోటో కూడా వైరల్ అవుతోంది. ఇందులో మొత్తం మెగా కుటుంబం నుండి వచ్చిన నటులు అందరూ వున్నారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు, రామ్ చరణ్ , అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ తేజ్, అల్లు శిరీష్‌తో కొత్త దంపతులు అయిన' వరుణ్ తేజ్, లావణ్య వున్న ఫోటో వైరల్ అవుతోంది.



## సలార్‌తో మరో మెట్టు ఎక్కనున్న జగ్గుబాయ్..

**టాలీవుడ్ ప్రేక్షకులతో** పాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో టాప్‌లో ఉంటుంది 'సలార్'. ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నా డు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో గూస్ బంప్స్ తెప్పించే విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నా యి. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్న సలార్ రెండు పార్టులుగా రాబోతుండగా డిసెంబర్ 22 ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమా లో జగపతిబాబు రాజమన్నార్ పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ విడుదల దగ్గరపడుతున్న నేపథ్యంలో సలార్‌పై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. ఈ మూవీ విడుదల అయ్యాక 'సలార్'తో పైమెట్టు ఎక్కబోతున్నాను" అంటూ జగపతిబాబు ట్విట్ చేశాడు. దీంతో ఈ మూవీలో జగ్గుభాయ్ రోల్ ఎంత క్రూరంగా ఉంటుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. సలార్ చిత్రంలో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సలార్‌లో పృథ్వీరాజ్ సుకుమార్ పోషిస్తున్న వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.



## 'దేవర'లో జాన్వీ ఫస్ట్ లుక్ రిలీజ్..

**ఎన్‌టి రామారావు,** కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న 'దేవర' సినిమా నుంచి జాన్వీకపూర్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ సినిమా లో ఆమె తంగంగా కనిపించనుందని చెప్పారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్, ఎన్టీఆర్ పక్కన నటిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో శ్రీదేవి ఎలా కనపడేదో ఇప్పుడు ఆమె కుమార్తె అయిన జాన్వీ కపూర్ కూడా అలానే కనపడుతోందని నెటిజన్స్ అంటున్నా రు. తల్లికి ఏమాత్రం తీసిపోకుండా కూతురు ఉందని అంటున్నారు. ఇందులో సైఫ్ అలీ ఖాన్ విలన్‌గా కనిపించనున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 5న మొదటి పార్టు విడుదల అవుతుందని కూడా అధికారికంగా ప్రకటించిన సంగతి కూడా తెలిసిందే. కొరటాల శివ 'దేవర' కథని ఎన్టీఆర్ కి కరెక్టుగా సరిపోయేటట్టుగా రాసుకున్నాడు అని, ఇందులో ఎన్టీఆర్ విశ్వరూపం చూడొచ్చని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఎన్టీఆర్ ఇందులో రెండు పాత్రల్లో కనపడ నున్నాడని తెలిసిందే. ఈ సినిమా కథ ఒక పార్టులో చెప్పే వీలుకాదని, అందుకని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు అదిరిపోయేట్టు వచ్చాయని, దానికి విదేశీ సాంకేతిక నిపుణులను రప్పించి చేయించారు. అనిరుద్ రవిచందర్ దీనికి సంగీతాన్ని సమకూర్చాడు. అలాగే సాబు సిరిల్ ఈ సినిమాకి ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నాడు. ఈ సినిమాని నందమూరి కళ్యాణ్ రామ్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు.

## ఇండస్ట్రీలో మరో విషాదం

### జూనియర్ బాలయ్య మృతి..



**సినీ పరిశ్రమలో** మరో విషాదం చోటు చేసుకున్నది. తమిళ సీనియర్ నటుడు టీఎస్ బాలయ్య కొడుకు జూనియర్ బాలయ్య (70) కన్నుమూశారు. ఈరోజు ఉదయం చెన్నైలో తుది శ్వాస విడిచారు. 70 ఏళ్ల వయసున్న బాలయ్య శ్వాస సంబంధింత సమస్యతో బాధపడుత మృతి చెందారు. ఇక జూనియర్ బాలయ్య మరణ వార్తతో కోలీవుడ్ సినీ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. పలు సినీ ప్రముఖులు ఆయన మృతికి నివాళులర్పిస్తున్నారు. టీఎస్ బాలయ్య నట వారసుడిగా ఫిల్మ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు జూనియర్ బాలయ్య. ఇక నటుడిగా జూ. బాలయ్య ఎంట్రీ ఇచ్చిన మూడు రోజులకే అయన తండ్రి టీఎస్ బాలయ్య మరణించాడు. అయితే తండ్రి మరణం తర్వాత బాలయ్య కెరీర్ అనుకున్నంత మంచిగా సాగలేదు. సినిమాలైతే చేశాడు కానీ జూనియర్ బాలయ్య తన తండ్రి స్థాయిని అందుకోవడంలో విఫలమయ్యాడు. అతను చివరగా విజయ్ పులి, అజిత్ నేరకొండా పార్వై లాంటి సినిమాల్లో నటించాడు.